


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 27- డిసెంబర్- 2024















# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper








ఎడిటర్: చిక్కవరపు రాంబాబు Cell: 8019014080 rambabumediahouse@gmail.com శుక్రవారం 27- డిసెంబర్- 2024


## 'సంక్రాంతికి వస్తున్నాం'లో సంక్రాంతి స్పెషల్ సాంగ్ పాడిన విక్టరీ వెంకటేష్



విక్టరీ వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం చిత్రానికి సింగర్‌గా తన వాయిస్ అందిస్తున్నారు. ఆనందభరిత ఫెస్టివల్ సాంగ్ %=భీజ%లో భాను మాస్టర్ నేతృత్వంలో చిత్రీకరణ జరుగుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ ఎక్స్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. చిత్రంలో ఐశ్వర్య రాజేష్ భార్యగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్‌గా నటిస్తున్నారు. జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

## "అనగనగా ఒక రాజు" టీజర్ విడుదల

యువ హీరో నవీన్ పొలిశెట్టి తన కొత్త చిత్రం అనగనగా ఒక రాజుతో తెరపైకి రానున్నారు. ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌లో నవీన్ హాస్యం, మీనాక్షి చౌదరితో కెమిస్ట్రీ ఆకట్టుకు న్నాయి. సూర్యదేవర నాగవంశీ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. 2025లో విడుదల కానున్న ఈ చిత్రం నవీన్‌కు మరో ఘన



విజయాన్ని అందించనుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## గిరిజన గ్రామాలకు స్వచ్ఛమైన నీరు అందించనున్న ఆదిత్య ఓం

హీరో ఆదిత్య ఓం చెరుపల్లి గ్రామంలో RO వాటర్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించి నీటి సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. కలుషిత నీటి వల్ల బాధపడు తున్న ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును సంక్రాంతికి పూర్తి చేసి ప్రజలకు అం దించాలనే లక్ష్యంతో పను లు జరుపుతున్నారు. గ్రామ-



స్తులు ఆదిత్య ఓం సేవా కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం ఆది త్య ఓం పర్యావరణంపై కేంద్రం గా 'బంధీ' అనే ప్రయోగాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

## సినీ పరిశ్రమకు పూర్తి సహకారం...రేవంత్ రెడ్డి



టాలీవుడ్ ప్రముఖులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని బంజారాహిల్స్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కలిశారు. దిల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో 50 మంది సినీ ప్రముఖులు పాల్గొన్నారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే ముఖ్య లక్ష్యమని సీఎం రేవంత్ తెలిపారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారా నికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధిలో సినిమా రంగం భాగస్వామిగా ఉండాలని పిలుపునిచ్చారు. సినీ పరిశ్ర మకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరో సా ఇచ్చారు. ఇండస్ట్రీ సమస్య లపై చర్చ అనంతరం ముఖ్య మంత్రి ఈ వివరాలను తన సోషల్ మీడియాలో పంచు కున్నారు.



## ఇది నా కథ అనుకుంటారు: హీరో సువిక్షిత్

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న దూరదర్శిని 1990ల ప్రేమకథతో వస్తోంది. కలిపింది ఇద్దరిని ఉపశీర్షికతో కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నిర్మాణానంతర పనుల్లో ఉంది. టైటిల్ టీజర్‌ను సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ విడుదల చేసి సినిమాకు పాజిటివ్ వైబ్స్ ఉ



న్నాయన్నారు. సినిమా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ అందరికీ కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కించామని సువిక్షిత్ తెలిపారు. వారాహా మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం 90ల నాటి ఎమోషనల్ నోస్టాల్జియాతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది.